# పుకారు చేసిన ఉపకారం

బి. కామేశ్వరీకృష్ణ

"రాత్రిళ్ళు యింటికి రావడమే మానివేశావు! భోజనం ఎక్కడ చేస్తున్నావురా," అని అడిగింది తల్లి, రఘురాంకి మజ్జిగ పోస్తూ. విననట్లు. తినను కానట్లు తప్పిస్తున్నాడు తప్పిదం చేసిన కొడుకు.

"నిన్నేరా! అమ్మ అడుగుతుంటే జవాబివ్వాలని తోచడంలేదూ!" అని ప్రశ్నించాడు గుమ్మంలో నిల్చుని వీళ్ళ మాటలు వింటున్న తండ్రి. భార్యాభర్తలిద్దరూ కూడబలుక్కుని, నిలదీసి నిజం చెప్పించాలని పట్టుబట్టి. తను ఎదురుగా ప్రశ్నించలేక, భార్యతో పరోక్షంగా అడిగిస్తున్నాడు తండ్రి. వాళ్ళ మాటలకు నవ్వుకుని, రఘురాం భోజనం పూర్తిచేశాడు.

"స్నేహితుడొచ్చాడు. వాడికి కాలక్షేపం లేదని అక్కడే వున్నానమ్మా. నాలుగు రోజులు రాకపోతే అంత బెంగయితే ఎలాగు?" నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు రఘు. కొడుకు వైఖరి నచ్చలేదు తండ్రికి.

"చూశావా, సమాధానం! అడిగినదానికి అసలెప్పుడయినా సరైన జవాబిచ్చాడా?" మండిపడుతూ భార్యను కొరకొర చూశాడు లక్ష్మీపతి. తను చేయగలిగింది మాత్రమేముంది? వయస్సు వచ్చిన కుర్రాడు, ఒకరి వద్దికలో లేనివాడు, తెగించి జవాబులిస్తున్నాడు. చూస్తూ చూస్తూ కొడుకు పతనం ఎవరు సహిస్తారు? ఇవాళ ఏదో తేల్చుకోవాలి అనుకున్నాడు తండ్రి.

"ఎక్కడికిరా మళ్ళీ చలిలో బయలుదేరావు?" వంటింట్లోంచి తల్లి కేక పెట్టింది.

"ఇప్పుడే వస్తానమ్మా...యిక్కడికే" అంటూ సైకిలు వేసుకుని, చీకట్లో గాలిలో దూసుకుపోయాడు రఘురాం. చేసేదేమీ లేక వాలుకుర్చీలో కూలబడ్డాడు లక్ష్మీపతి

"ఎక్కడికండీ వాడలా హడావుడిగా పరుగెత్తాడు?" లోపలనుండి మరచెంబు నీళ్ళతో వచ్చి కూర్చుంది తల్లి.

"నాతో చెప్పి వెళ్ళాడా?" కస్సుమన్నాడు లక్ష్మీపతి.

"కాదండీ...వారం రోజులనుండి వాడిదే వరుస. ఈ రోజు మాత్రమెలాగో తిండికయినా వచ్చాడు. ఇంటిపట్టున అసలుండటం లేదు. ఆఫీసులో పని ఎక్కువగా వుందన్నాడు. ఎవరో వచ్చారన్నాడూ......నాకంతా అగమ్యగోచరంగా వుంది," అంది రాగదీసుకుంటూ.

"నామాత్రం...! ఏమైనా తోస్తుందనా! బయటకు వెడితే నలుగురూ వీడిని గురించి అడగడమే. రోజూ రాత్రిళ్లు "మా యింటి ప్రక్కకే వస్తున్నాడు మీవాడని," నిన్న ఆఫీసులో అడిగాడు గోపాలం. తెలియదంటే నవ్వుకుంటారా..." తలపంకించాడు లక్ష్మీపతి. మొదట్లో ఆశ్చర్యపోయినా, తమాయించుకుంది. ఆ రోజు ప్రక్కింటి వనజ అడిగితే, వాడు కాదని కసిరికొట్టింది తను. సినిమాకి ఎవరినో అమ్మాయిని వెంటపెట్టుకు వచ్చాడని చెప్పింది. నాకు నమ్మకం లేదని పొమ్మంది. ఈ రోజున ఆయన మాటలు ఆనాటి సంఘటన నిజమని నిరూపిస్తున్నాయి. పెళ్ళయి, కాపురం చేయవలసిన కొడుకు యిలా వ్యసనాల పాలవడం ఆమెకు కడుపులో కెలికినట్లయింది. తనకు నచ్చిన కోడలు, కొడుకు ఎన్నుకున్న అమ్మాయి, సంబంధం స్థిరపరచి వివాహం చేశారు. పెళ్ళిలో మాట పట్టింపువల్లనయితే నేమి కట్నకానుకల పేచీలలో, గిలికజ్జా పెట్టి తమని లాక్కొచ్చేశాడు లక్ష్మీపతి. నలుగురికీ నీతులు చెప్పేవాడే కాని, తను చేసింది తప్పని గ్రహించుకోలేక పోతున్నారు. చేతులు కాలాక ఆకులతో పనేమిటి?

'దాన్నెవరినో వెంటబెట్టుకుని మొన్న సినిమా కెళ్ళాడుట వీడు. ప్రక్కింటి వనజ చెప్పింది. నేను నమ్మలేదు కాని అప్పటినుండి అనుమానంగానే వుంది..." నెమ్మదిగా పలికింది.

"ఇప్పుడేం చేద్దాం. చెయ్యిదాటిపోతే మరీ ప్రమాదం. మనకోసం ఆ అమ్మాయి జీవితాంతం దుఃఖపడాలి..." అంత నిండు మనిషి కరిగిపోయి, బేలయిపోయాడు లక్ష్మీపతి.

"మంచిరోజు చూసి, రెండు రోజులలో అమ్మాయిని పంపించెయ్యమని వియ్యంకుడిగారికి వుత్తరం వ్రాయండి. అర్జంటు వుత్తరం అందేలా రాయండి. మిగతా సంగతులు తరువాత చూసుకోవచ్చునని కూడా చెప్పండి." అంటూ కలం, కాగితం అందించి, ప్రక్కమీదకు వరిగింది. ఉత్తరం వ్రాసి మడత పెట్టి, ఆఫీసు పనికోసం, ప్రక్కగదిలోకి దారితీశాడు లక్ష్మీపతి...

ఆ రోజు ఆదివారం. సెలవు దినమయినా కొడుకు యింటికి రాలేదు. భార్యాభర్తలిద్దరూ గుసగుసపోయారు. ఏం చెయ్యాలో? ఆఫీసులో చూద్దామంటే సెలవురోజు. ఎక్కడని వెతకడం; గోపాలం యింటికి వెడితే అసలు విషయం బయటికి వస్తుంది. అక్కడున్న దెవరో, వీడెందుకు వస్తున్నాడో తెలుస్తుంది. ఆలోచిస్తూ బయటకు వస్తున్న లక్ష్మీపతికి దారిలో అడ్డయినాడు రఘురాం.

"ఎక్కడినుంచిరా రావడం?" గద్దించాడు తండ్రి.

"అక్కడనుండీ..."...కొడుకు సమా



గడచిన నెల 22వ తేదిన మద్రాసు రసరంజని సభలో ప్రొ॥ పి. సాంబమూర్తి అధ్యక్షతన భరతనాట్య ప్రదర్శన చేసిన కుమారి పద్మ, కుమారి రాణి. వీరిది శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట. నాట్యకళాకేసరి శ్రీ వళువూరు రామయ్యపిళ్ళై శిష్యురాండ్రు.

# ★ పుకారు చేసిన ఉపకారం ★

ధానం.

"ఏమిటిరా రఘూ..." తల్లి సమాధానం యిమ్మంది. మౌనం దాల్చాడు రఘు.

"నీ వరస నాకేం నచ్చలేదు. ఈ రెండు రోజూ యింటిపట్టున వుండు. ఆ అమ్మాయిని పంపించమని వుత్తరం వ్రాశాను. ఏ క్షణంలో వస్తారో..." తీవ్రంగా ఆజ్ఞాపించాడు లక్ష్మీపతి.

"నాతో చెప్పకుండా చేశావేం! ఆ అమ్మాయితో నాకేం పని లేదు. మా సంబంధం అనాడే పోయింది," విసురుగా గదిలోకి వెళ్ళిపోయాడు రఘు. కళ్ళప్పగించిచూస్తూ వుండిపోయిందేగాని, నోటమాట పెగలలేదు తల్లికి. మొదలంటా కృంగిపోయాడు తండ్రి,

ఇంత తెగిస్తాడనుకోలేదు. ఆ యీడు వయస్సులో వున్న వారిని అదుపులో పెట్టడం తమదే తప్పు. రఘు యిక తన మాటవిని, బాగుపడతాడనే ఆశ వారికే నాడో పోయింది. ఇల్లంతా నిశ్శబ్దం ఆవరించి బావురుమంటోంది. బయట పోస్టుమాన్ కేక వినిపించి హాలులోకి వచ్చి కవరు తీసుకున్నాడు రఘురాం తండ్రి పేరనున్న, దానిని చూసి, లక్ష్మీపతి చేతిలో పెట్టాడు. అత్రుతగా త్వరగా విప్పి చదువుకుని ఆశ్చర్యంలో మాటరాక బిగుసుకుపోయాడు తండ్రి. తల్లికేం బోధపడలేదు. ఆయన చేతిలోంచి కాగితం లాక్కుంది.

"బావగారికి,

నమస్కారములు మీకోడలు మీయింటికి వచ్చి వారం రోజులయింది. అబ్బాయి వచ్చి పంపమన్నాడు. పెద్దల పట్టుదలకు చిన్నవాళ్ళ సరదాలు బలిచేయడం అన్యాయమని, మీతో ఆలోచించకుండా పంపినందుకు క్షంతవ్యులం. మీ సొమ్ము మీ యింటికే చేరింది. అక్కగారికి నమస్కారములు.

వెంకటేశ్వరరావు."

"ఒరే రఘు ఇంతకాలం నువ్వు కాపురం చేస్తున్నది కోడలుతోటేరా? మాటవరసకైనా అన్నావు కాదేంరా!" అంది సంతోషంతో తల్లి.

'అవునమ్మా నన్ను చెప్పనిస్తేగా. నువ్వు నాన్న ఏం మాట్లాడలేదు. నా ఫ్రెండ్సు అందరూ రోజూ గేలిచేస్తున్నారు. విశాల భావాలు కలవాళ్ళం అనీ, అభ్యుదయ పురోగమనానికి మార్గదర్శకులం మనమే యిలా అయితే ఎలా అన్నారు. వాళ్ళ బలవంతం మీద ఆ అమ్మాయిని తీసుకువచ్చాను. కామారావింట్లోనే యిన్నాళ్ళు వుంటున్నాము" అని జరిగింది వివరించాడు రఘు.

"చేసింది చాలు కాని, వెంటనే ఆ అమ్మాయిని పిలుచుకునిరా. ఎం యిబ్బందిగా వుందో అక్కడ" అంటు మురిసిపోయాడు లక్ష్మీపతి.

'నాకు కొడుకువనిపించావురా. పుకారు పట్టినేరా లేదన్నమాట అవునులే నిప్పులేందే పొగ గ్రామెలా వస్తుంది.' గట్టిగా నవ్వాడు లక్ష్మీపతి.

'పుకారయితేనేం! ఉపకారమే జరిగిందిగా. ఇంత రభస జరక్కపోతే మన జీవితాలిలాగే వుండును. ఇప్పుడిక యిల్లు కళకళలాడుతుంది," అంటూ మురిసిపోయింది తల్లి.

పుకారులో పుకారుచేసిన అమ్మాయిని పిలుచుకుని రావడానికి సైకిలెక్కి బయలుదేరాడు రఘురాం..... ★


## మీరు చదవవలసినవి

**జీవితరహస్యాలు:**-ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్తరహస్యాలున్నాయి. వెల రు. 3-50.

**యువతి:**-యువతులను గురించి మీ కెప్పుడు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలమయం. వెల రు. 3-50

**సంతానం:**-దాంపత్య జీవితాన్ని గడుపుతూకూడా సంతాన నిరోధానికి 22 నవీన మార్గాలు. వెల. రు. 3-50.

**చేతిపనులు:**- సబ్బులు, స్నోలు, తలనూనెలు మొదలయిన 200 రకాల సరుకులు చౌకగా చేసుకొనే పద్ధతులు. వెల రూ. 3-50.

**ఆత్మజ్ఞానము:**-శరీరానంతరం ఆత్మనుగురించి, యిదివరకెవ్వరికీ తెలియనివి, పరిశోధనలు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల. రు. 2-50.

**ఉద్యోగదర్శిని:**-మన దేశంలోగల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రూ. 5.

**విద్యాదర్శిని:**-మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే చోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రూ. 5.

పైవాటి రచన ఎ. యస్. మూర్తి M. A., సొమ్ముముందుగా పంపనవసరములేదు. పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవప్రచురణలు, ఏలూరు (ఆంధ్రదేశ) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోషుద్వారా మీ యింటికి పంపబడును. SWASTIK



ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి: 712, సెంట్రల్ బ్యాంకి బిల్డింగ్సు.

సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హేమ్మామ్‌గంజి పాత పోలీసుస్టేషను ఎదుట